## జిల్లా స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్‌లో క్రీడాకారుడి సత్తా

ఎదులాపురం, ఆగస్టు 17 : హైదరాబాద్‌లో తెలంగాణ స్విమ్మింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ షార్ట్ కోర్స్ జిల్లా స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్‌లో జిల్లా క్రీడాకారులు సత్తా చాటారు. జిల్లా కేంద్రానికి చెందిన కొమ్ము చరణ్ తేజ్ 1500 మీటర్లు ఫ్రీ స్టైల్ విభాగంలో ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానం సాధించారు. అదేవిధంగా 400 మీటర్లు ఫ్రీ స్టైల్ విభాగంలోనూ రెండో స్థానంలో నిలిచి ప్రతిభ చాటాడు. చిన్న వయసులోనే రాష్ట్ర స్థాయి పోటీల్లో సత్తాచాటిన కొమ్ము చరణ్ తేజ్‌కు జిల్లా క్రీడాకారులు అభినందనలు తెలుపుతున్నారు.

## వ్యవసాయ విస్తీర్ణ అధికారుల బదిలీలు

బోథ్, ఆగస్టు 17 : మండల పరిధిలోని వివిధ క్లస్టర్లలో పని చేస్తున్న వ్యవసాయ విస్తీర్ణ అధికారులు సాధారణ బదిలీలో భాగంగా ఇతర చోటుకు బదిలీ అయ్యారు. సొనాల ఏఈవోగా పని చేస్తున్న వాజిద్ కౌశ(బీ)కి, ఇక్కడ పని చేస్తున్న సంతోష్ ధన్నూర్(బీ)కి బదిలీ అయ్యారు. ధన్నూర్(బీ)లో పని చేస్తున్న అర్షజుహి తలమడుగు మండలం కజ్జర్లకు, పట్నాపూర్ ఏఈవోగా పని చేస్తున్న కే శ్యాం నేరడిగొండ మండలం తేజాపూర్‌కు బదిలీ అయ్యారు. బజార్‌హత్నూర్ మండలంలో మొర్కండి ఏఈవోగా పని చేస్తున్న రాము పట్నాపూర్ ఏఈవోగా బదిలీపై రానున్నారు.

## టిక్ కొట్టని వారు దరఖాస్తు చేసుకోవాలి

**PUBLIC NOTICE**

All the general public here by informed that **Sri.Shaik Wasifuddin S/o Shaik Ahmed, Occ:Business, R/o H.No.3-1-123, Bangala Galli, Bhainsa town, Dist. Nirmal** intended to deposit his title deeds of the over the property of the open place adjacent to house no. 3-1-123, total admeasuring area 886 Sq. feet = 98.44 Sq. yards = 82.87 Sq. meters, situated at Mahele Quazi Galli proper Qasbe Bhainsa, under the limits of municipality Bhainsa, Dist. Nirmal, Telangana State which is bounded by East:house of Pandari & house of Nagamma, West: house of Jamaluddin, North:remaining portion of house above said of Abdul Ali, South: public way. At present **Sri. Shaik Wasifuddin S/o Shaik Ahmed** is intended to create **EQUITABLE MORTGAGE** in favour of M/s. Shriram Finance Ltd., Branch: Bhainsa for the purpose of Small & Medium Enterprises loan.

As such if any person or persons have any interest or any other right or title over the said property can furnish their objections if any, for the said creation of mortgage, and if they have any claims with regard to title and have any documents related to the said property also can file and furnish the same at my office within a week days time from the publication of this notice. If any objections pertains to the said property raised after the said stipulated time, shall not be entertained and considered.

Hence this notice.

**Sd/- J.KRISHNA MOHAN RAO,** Advocate
Shastrinagar South, Nirmal
Nirmal - 504106, Cell:99592 98938

**PUBLIC NOTICE**

General public are hereby informed that my client M/s. Shriram Finance Pvt. Ltd, Nirmal agreed to accord loan to **Sri.Gandhe Goverdhan, S/o Subhash,** R/o. H.No.1-79/1, Dhannur-B village, Boath Mandal, and Dist: Adilabad by mortgage of the schedule referred property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favour of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections are raised afterwards shall be deemed to be "waived" and not binding on my client company and my client shall proceed further for according above loan by mortgage of the schedule property.Hence this Notice.

**SCHEDULE PROPERTY:**

The plot No. 5, lies in Survey Nos. 168 & 168/^B, its admeasuring area: 40' x 60' = 2400.00 Sq.fts, equal to 266.66 Sq.yds equal to 223.00 Sq.mtrs, situated at Gajulpet village of Nirmal Mandal, District Nirmal, within the limits of Registration- Sub. Dist. Nirmal and Registration Dist. Adilabad. **NORTH:** Plot No. 4., **SOUTH:** Plot No. 6., **EAST:** Plot No. 8 after (10 plots after H.NO. 5-12-243), **WEST:** 30' wide Road.

**Sd/- Dr. S.LINGAIAH, Advocate**
H.No.1-3-124/44, Gollapet Street,
Nirmal town & District.
Cell: 9912604136

బోథ్, ఆగస్టు 17: ప్రజాపాలన దరఖాస్తులో గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకొని, టిక్ కొట్టని వారికి మాత్రమే ఇప్పుడు సరి చేసుకోవడానికి అవకాశం ఉందని ఎంపీడీవో జీవన్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో ఎవరైనా ఇంతకుముందు దరఖాస్తు చేసుకొని టిక్ కొట్టని వారు ఎవరైనా ఉంటే వారు ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ప్రజాపాలన దరఖాస్తు పేపర్, కరెంట్ బిల్ పేపర్, ఫోన్ నంబర్ ఓటీపీ కోసం, గ్యాస్ బాండ్ పేపర్ ఒకవేళ గ్యాస్ సబ్సిడీ రానిచో జిరాక్స్ వెంట తీసుకొని రావాలని సూచించారు.

## పరిసరాల పరిశుభ్రత పాటించాలి

బోథ్, ఆగస్టు 17: పరిసరాల పరిశుభ్రత పాటించాలని మలేరియా విభాగం ఇచ్చోడ సబ్ యూనిట్ అధికారి ఎస్ రవీందర్ సూచించారు. శనివారం పిప్పల్‌ధరి గ్రామంలో డ్రై డే నిర్వహించారు. కాలనీలో తిరిగి పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ టీ సాయికృష్ణ, హెల్త్ అసిస్టెంట్ రాథోడ్ గోవింద్, ఏఎన్‌ఎం శశికళ, ఆశకార్యకర్త సుశీల పాల్గొన్నారు.

# రైతుల ఆగ్రహజ్వాల

బోథ్: రాస్తారోకో చేస్తున్న రైతులు

తలమడుగు, ఆగస్టు 17 : రైతు రుణమాఫీ కాకపోవడంతో రైతులు ఆగ్రహానికి గురయ్యారు. శనివారం తలమడుగుకు వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో రైతులు తరలి వచ్చి సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మతో శవయాత్ర నిర్వహించి దహనం చేశారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

జైనథ్, ఆగస్టు 17 : జైనథ్‌లోని బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర పరిధిలోని ఆయా గ్రామాల రైతులకు మూడు విడుతలుగా ప్రభుత్వం చేపడుతున్న రుణమాఫీ ఇంకా పూర్తిగా కాలేదని బీఓఎం మేనేజర్ శివప్రసాద్‌ను రైతులు నిలదీశారు. 2018 నుంచి 2023 డిసెంబర్ 9వ తేదీ వరకు మళ్లీ ప్రభుత్వానికి రుణమాఫీ రికార్డులు పంపామని రైతులకు మేనేజర్ చెప్పడంతో రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు రుణమాఫీ విషయంలో జైనథ్ బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర అధికారులు రుణడేటా తప్పుల తడకగా ఉందని, దీనిపై రైతులకు న్యాయం చేయాలని పోలీస్ స్టేషన్ ఎదుట అంతర్రాష్ట్ర రహదారిపై రైతులు రాస్తారోకో నిర్వహించారు. మధ్యాహ్నం రెండు గంటల పాటు రైతులు రాస్తారోకో నిర్వహించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ విషయం తెలుసుకున్న జైనథ్ రూరల్ సీఐ సాయినాథ్, ఎస్ఐ పురుషోత్తం, జిల్లా వ్యవసాయాధికారి పుల్లయ్య, టెక్నికల్ ఏఓ శివకుమార్, తహసీల్దార్ శ్యాంసుందర్, డిప్యూటీ తహసీల్దార్ రాజేశ్వరి రైతులను సముదాయించారు. కలెక్టర్ వచ్చే వరకు ఆందోళన విరమింపజేయమని రైతులు చెప్పడంతో కలెక్టర్ రాజర్షి షాతో రైతులు గణేశ్ యాదవ్, చిల్క చిన్నన్నతో ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి మాట్లాడించారు. ఆదిలాబాద్ ట్రైనీ కలెక్టర్ అభిజ్ఞాన్ మాలవియా జైనథ్ బ్యాంకు ఆఫ్ అధికారులతో మాట్లాడి రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో రైతులు రాస్తారోకోను విరమింపజేశారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

### రైతురుణమాఫీ చేయకపోతే ఆందోళన తీవ్రం

జైనథ్, ఆగస్టు 17: కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ చేయకపోతే ఆందోళనను తీవ్రం చేస్తామని బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ అన్నారు. శనివారం జైనథ్‌లో అంతర్రాష్ట్ర రహదారిపై రైతు రుణమాఫీపై రైతులు చేస్తున్న రాస్తారోకోకు తమ సంఘీభావం తెలిపారు. రైతులతో కలిసి రాస్తారోకోలో పాల్గొన్నారు. రైతులు తీసుకున్న బ్యాంకు రుణాలు ఏకకాలంలో రూ.2 లక్షల వరకు పూర్తిగా మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అఖిల పక్షం రైతు నాయకులు గణేశ్ యాదవ్, చిల్క చిన్నన్న, అశోక్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

రుణమాఫీ రైతుల అయోమయం

తాంసి, ఆగస్టు 17 : మండలంలోని అర్హులైన రైతులు రుణమాఫీ విషయంలో అయోమయం అవుతున్నారు. కప్పర్ల తెలంగాణ గ్రామీణ బ్యాంకు ముందు 100 మందికిపైగా రైతులు రుణమాఫీ రాలేదని ఏఈవోని ప్రశ్నించారు. వెంటనే అర్హులైన రైతులకు రుణమాఫీ చేయాలని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై ఏఓ రవీందర్‌ను వివరణ కోరగా ఇదితుది జాబితా కాదని, త్వరలోనే అర్హులందరికీ రుణమాఫీ అవుతుందని పేర్కొన్నారు.

తలమడుగు: శవయాత్ర నిర్వహిస్తున్న రైతులు

బోథ్, ఆగస్టు 17: రైతులందరికీ రూ.2 లక్షల రుణమాఫీ వర్తింపజేయాలని డిమాండ్ చేస్తూ బోథ్‌లో అన్నదాతలు ఆందోళన చేపట్టారు. బోథ్– నిర్మల్ రహదారిపై రాస్తారోకో చేపట్టారు. అంతకుముందు స్థానిక భగత్ సింగ్ చౌక్ నుంచి బస్టాండ్ వరకు ప్లకార్డులు చేతపట్టుకొని నిరసన ర్యాలీ తీశారు. అనంతరం తహసీల్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ మల్లేశ్‌కు వినతి పత్రం అందజేశారు. రైతులు రాస్తారోకో చేస్తున్న విషయం తెలుసుకున్న బోథ్ సీఐ రమేశ్, ఏఎస్ఐ గంగారెడ్డి అక్కడికి చేరుకొని వారిని శాంతిపజేశారు. కార్యక్రమంలో బోథ్ మండల కేంద్రానికి చెందిన రైతులు పాల్గొన్నారు.

నేరడిగొండ, ఆగస్టు 17 : తెలంగాణ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేస్తామని చెప్పి చేయకపోవడంతో నేరడిగొండలోని వ్యవసాయ కార్యాలయం ఎదుట రైతులు నిరసన వ్యక్తం చేశారు. లంబాడాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు జాదవ్ మహేందర్ రైతులకు మద్దతు ప్రకటించారు. ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. లైవ్ మండలాధ్యక్షుడు సందీప్‌నాయక్, లంబాడా నాయకులు, రైతులు పాల్గొన్నారు.

భీంపూర్, ఆగస్టు 17 : గడువులోగా పూర్తి స్థాయిలో రైతురుణమాఫీ చేయలేకపోయిన సీఎం రేవంతర్‌రెడ్డి తక్షణం పదవికి రాజీనామా చేయాలని భీంపూర్ మాజీ జడ్పీటీసీ కుమ్ర సుధాకర్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో రుణ మాఫీపై నిరసన కార్యక్రమం చేపట్టారు. సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. కార్యక్రమంలో నాయకులు మడావి లింబాజీ, నరేందర్, మేకల నాగయ్య, రవీందర్, రాథోడ్ ఉత్తమ్, సంజీవ్‌రెడ్డి, అనిల్, ధరమ్‌సింగ్, బాదర్, నితిన్, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

### రైతు రుణమాఫీలో స్పష్టత లేని సర్కారు

ఖానాపూర్, ఆగస్టు 17: తము పండించే పంటల సాగుకు రూ. 2 లక్షల వరకు తీసుకున్న రుణాలకు కాంగ్రెస్ ప్రభుత్వం బేషరతుగా రుణమాఫీ చేయాలని ఖానాపూర్ మండల రైతులు డిమాండ్ చేశారు. రూ. 2 లక్షల రూణమాఫీ లిస్టులో తమ పేర్లు లేవని శనివారం ఖానాపూర్‌లోని వ్యవసాయశాఖ కార్యాలయానికి రైతులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. తమ పేర్లపై రుణమాఫీ జరిగిందా లేదని ఏఈవోలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ సీఎం రేవంత్ సర్కారు తమకు కొర్రెలు పెడుతూ ఆగమాగం చేస్తుందని మండిపడ్డారు. అధికారులు, సర్కారు రైతుల జాబితాపై సరైన స్పష్టత ఇవ్వకుండా చేతులు దులుపడం సరికాదని హెచ్చరించారు. రైతులను బ్యాంకు, వ్యవసాయశాఖ కార్యాలయం చుట్టు తిప్పితే ఊరుకునే ప్రసక్తి లేదని సూచించారు. రెండు లక్షల పైబడి పంట రుణం ఉన్నవారికి రూ.2 లక్షల మాఫీ వర్తింపజేయాలని కోరారు. కాగా బ్యాంకు, వ్యవసాయశాఖ కార్యాలయం వద్ద సందడి నెలకొంది.



నేరడిగొండ: వ్యవసాయ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న రైతులు

## బాసరలో ప్రత్యేక పోలీసు బెటాలియన్ ఏర్పాటు చేయండి

బాసర, ఆగస్టు 17 : బాసరలో ప్రత్యేక పోలీసు బెటాలియన్ ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. శనివారం అమ్మవారిని దర్శించుకొని ఆలయంలో ఇటీవల జరిగిన చోరీ గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ సమన్వయకర్త కిరణ్‌కొమ్రెవార్ మాట్లాడుతూ బాసరలో ప్రత్యేక బెటాలియన్ ఏర్పాటు చేయాలన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రోటోకాల్ నిబంధనలు పాటించకుండా ఆలయ అధికారులు తమ ఇష్టారాజ్యాంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఆలయంలో రక్షణ లోపించిందని, రక్షణ పటిష్టంగా ఉంచాలన్నారు. అనంతరం ఆలయ అధికారులకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు విలాస్ గాదేవార్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువులో రాణించేలా ప్రోత్సాహించాలి

నిర్మల్ అర్బన్, ఆగస్టు 17: విద్యార్థులు చదువులో రాణించేలా ఇంటి వద్ద తల్లిదండ్రులు ప్రోత్సాహించాలని మంజులాపూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిద్ధ పద్మ అన్నారు. శనివారం విద్యాశాఖ ఆదేశాల మేరకు పాఠశాలలో తల్లిదండ్రులు– ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థుల ప్రగతిని, పాఠశాల అభివృద్ధి కార్యక్రమాలను తల్లిదండ్రులతో చర్చించారు. అనంతరం బాధ్యతగల పౌరులుగా తీర్చిదిద్దడంపై విద్యార్థులతో ప్రతిజ్ఞ నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రధానోపాధ్యాయురాలు పద్మ

## హనుమాన్ ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

నేరడిగొండ, ఆగష్టు 17 : లఖంపూర్ గ్రామంలోని హనుమాన్ ఆలయంలో బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ పూజలు చేశారు. గతంలో ఎమ్మెల్యే గా గెలిస్తే ఆలయంలో ప్రత్యేక అభిషేక పూజలు చేస్తామని గ్రామస్తులు కోరిక మేరకు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఆంజనేయ స్వామికి పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్‌లు దేవేందర్‌రెడ్డి, సంతోష్, నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల కొరత లేకుండా చూడాలి

తాంసి, ఆగస్టు 17: పొన్నారి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత లేకుండా చూడాలని కోరుతూ శనివారం గ్రామస్తులు మండల విద్యాధికారి శ్రీకాంత్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ పాఠశాలలో ప్రస్తుతం పని చేస్తున్న ప్రధానోపాధ్యాయులు రత్నప్రభ, ఉపాధ్యాయురాలు వినిత ఈ నెల 31వ తేదీన ఉద్యోగ విరమణ పొందుతున్న నేపథ్యంలో విద్యార్థుల చదువుకు ఆటంకం కలిగే అవకాశం ఉందని, అదేవిధంగా బదిలీల్లో భాగంగా పాఠశాలకు కేటాయించిన మరో ఉపాధ్యాయుడు పొచ్చన్న విధుల్లో చేరలేదని తెలిపారు. ఇక్కడ మాజీ వైస్ ఎంపీపీ రేఖ రఘు, మాజీ సర్పంచ్ అశోక్, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి రమణ, నాయకులు సాయినాథ్, చంద్రయ్య ఉన్నారు.

## పేకాట రాయుళ్ల అరెస్టు

భైంసాటౌన్, ఆగస్టు 17 : భైంసాలోని ఓ ఫ్యాక్టరీ ఎదుట గల ఓ బంగ్లా వెనుక భాగంలో పేకాటాడుతున్న పది మందిని శనివారం పోలీసులు పట్టుకున్నారు. మొత్తం 12 మంది ఉండగా ఇద్దరు పరారయ్యారు. రూ.50వేల నగదు, 12సెల్‌ఫోన్లు, 3 ద్విచక్రవాహనాలు, ఒక కారు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఏఎస్పీ అవినాష్‌కుమార్, ఎస్ఐలు షరీఫ్, గౌస్, పోలీసు సిబ్బంది రంగంలోకి దిగి పేకాటాడుతున్న వారిని పట్టుకున్నారు. ఈ పేకాటాడుతున్న వారిలో మండలానికి చెందిన ఓ సీనియర్ నాయకులు ఉన్నట్లు సమాచారం.

## మమతా బెనర్జీ రాజీనామా చేయాలి

ఎదులాపురం: రిమ్స్ ఎదుట నిరసన తెలుపుతున్న ఏబీవీపీ నాయకులు

ఎదులాపురం, ఆగస్టు 17: కోల్‌కతాలో నగరంలో చోటు చేసుకున్న వైద్య విద్యార్థిని హత్యాచారం ఘటనకు నిరసనగా రిమ్స్ ఎదుట అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. కార్యక్రమంలో రిమ్స్ బీఎస్సీ నర్సింగ్, పారామెడికల్ విద్యార్థులు పాల్గొని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కోల్‌కతా సంఘటన అత్యంత దారుణమని అన్నారు. ఈ సంఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏబీవీపీ జిల్లా కన్వీనర్ ఖాడ్సే అక్షయ్, నగర కార్యదర్శి కార్తీక్, నిఖిల్, అరుణ్, ఉదయ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ఏఈవోల బదిలీ

సోన్, ఆగస్టు 17 : వ్యవసాయ శాఖ బదిలీల్లో భాగంగా సోన్ క్లస్టర్‌లో విధులు నిర్వహిస్తున్న ఏఈవో అంబాజీని నిర్మల్ మండలం చిట్యాల్ క్లస్టర్‌కు, చిట్యాల్ క్లస్టర్‌లో విధులు నిర్వహిస్తున్న టీ హర్షితను కుంటాలకు, మేడిపెల్లి క్లస్టర్‌లో విధులు నిర్వహిస్తున్న రాకేశ్‌ను భైంసాకు, అక్కాపూర్‌లో విధులు నిర్వహిస్తున్న శ్రావ్యను దిలావర్‌పూర్‌కు బదిలీ కాగా.. మేడిపెల్లికి సంకీర్తన, అక్కాపూర్‌కు రజని నియమితులయ్యారని మండల వ్యవసాయశాఖ అధికారి వసంత్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు.

## అపరిచిత వ్యక్తులకు బ్యాంకు వివరాలు తెలుపవద్దు

బజార్‌హత్నూర్, ఆగస్టు 17 : అపరిచిత వ్యక్తులకు బ్యాంకు ఖాతా వివరాలు తెలుపవద్దని బజార్‌హత్నూర్ తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ రాథోడ్ ప్రహ్లాద్ ఖాతాదారులకు సూచించారు. శనివారం మండల కేంద్రంలోని బ్యాంకు ఆవరణలో ఖాతాదారులతో మాట్లాడారు. గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్లు చేసి ఖాతా వివరాలు అడిగితే తెలువద్దని, సెల్‌ఫోన్లకు ఎలాంటి గుర్తులేని లింకులు కానీ సందేశాలు వచ్చిన వాటిని ఉపయోగించి మోసపోవద్దని సూచించారు. అంతకుముందు కోల్‌కతాలో హత్యాచారానికి గురైన వైద్య విద్యార్థిని కి నిరసనగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో సిబ్బంది, ఖాతాదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉరివేసుకుని ఒకరి ఆత్మహత్య

భైంసాటౌన్, ఆగస్టు 17 : మహాగాం గ్రామానికి చెందిన కదం బాలాజీ(48) ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. రూరల్ ఎస్ఐ శ్రీకాంత్‌యాదవ్ వివరాల ప్రకారం.. కొద్ది రోజులుగా మద్యానికి బానిసై జీవితంపై విరక్తి చెంది మద్యం మత్తులో శనివారం ఉదయం తన సోదరుని పొలంలో వేపచెట్టుకు ఉరివేసుకున్నాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం భైంసా ఏరియాదవాఖానకు తరలించారు. మృతుని కొడుకు అర్జున్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్ఐ తెలిపారు.

## ఆటో బస్సు ఢీ : నలుగురికి గాయాలు

భైంసాటౌన్, ఆగస్టు 17 : భైంసాలోని సంతోషిమాత ఆలయం వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. భైంసా నుంచి నిర్మల్ వైపునకు వెళ్తున్న ఆర్టీసీ బస్సు సంతోషిమాత ఆలయం వద్ద రోడ్డు దాటుతున్న ఆటోను ఢీ కొనడంతో ఆటో బోల్తా పడింది. ఆటోలో ఉన్న ఓ చిన్నారితో పాటు ముగ్గురికి గాయాలయ్యాయి. స్థానికులు 108 వాహనంలో క్షతగాత్రులను ఏరియా దవాఖానకు తరలించారు.

## పోలీసుల ఆధ్వర్యంలో సమావేశం

సారంగాపూర్, ఆగస్టు 17 : మండలంలోని మల్లక్‌చించోలి గ్రామంలో సారంగాపూర్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శనివారం గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. రోడ్డు భద్రతా నియామాలు, డ్రగ్స్, గంజాయి నిర్మూలనపై ఎస్ఐ శ్రీకాంత్ అవగాహన కల్పించారు. అలాగే రాబోయే గణేశ్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని, గ్రామ పంచాయతీ ఎన్నికలకు ప్రజలు సహకరించాలని సూచించారు. మైనర్ డ్రైవింగ్, వాహనాలకు పత్రాలు లేకుండా నడిపితే కేసులు నమోదు చేస్తామన్నారు. ఇందులో పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పర్సనల్ సెక్రటరీగా ప్రవీణ్ కుమార్

లక్ష్మణచాంద, ఆగస్టు 17: నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పర్సనల్ సెక్రటరీగా మండల వ్యవసాయాధికారి మంగ్లారపు ప్రవీణ్ కుమార్ నియమితులయ్యారు. ఆయన మండల వ్యవసాయాధికారిగా కొన్ని సంవత్సరాలుగా పని చేస్తున్నారు. విధినిర్వహణలో చురుకుదనంతో ఉండడంతో ఆయనకు ఈ పోస్టు దక్కినట్లు సమాచారం. ఎమ్మెల్యే పర్సనల్ సెక్రటరీగా నియమితులైన ఆయనను పలువురు అభినందించారు.

## కంట్రోల్ నంబర్‌ను సద్వినియోగం చేసుకోండి

నిర్మల్ అర్బన్, ఆగస్టు 17 : రానున్న నాలుగు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించిన నేపథ్యంలో మున్సిపల్ అధికారులు అప్రమత్తమయ్యారు. నిర్మల్ పట్టణ ప్రజల సౌకర్యార్థం మున్సిపల్ కమిషనర్ రాజు మున్సిపల్ కార్యాలయంలో కంట్రోల్ నంబర్ 7036661070ను అందుబాటులో ఉంచామని పట్టణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన నంబర్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఘన సన్మానం

ముథోల్, ఆగస్టు 17 : ముథోల్‌లో ఏఈవోగా విధులు నిర్వహించి బదిలీపై కనకాపూర్‌కు వెళ్తున్న ప్రవీణ్‌ను శనివారం మాజీ ఎంపీటీసీ భూమేశ్, నాయకులు రమేశ్, రైతులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ సురేందర్, పోతన్న పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-325790-All

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

## బస్టాండ్‌లో రాఖీలు పంపడానికి ప్రత్యేక కౌంటర్

ప్రత్యేక కౌంటర్‌ను ప్రారంభిస్తున్న ఆర్టీసీ డీఎం కల్పన

ఎదులాపురం, ఆగస్టు 17 : రాఖీ పౌర్ణమి పండుగ సందర్భంగా ఆర్టీసీ బస్టాండ్‌లో రాఖీలు బుక్ చేసి ఇతర ప్రాంతాలకు పంపించడానికి ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేశామని ఆర్టీసీ డీఎం కల్పన తెలిపారు. శనివారం ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రత్యేక కౌంటర్‌ను ప్రారంభించారు. ప్రత్యేక కౌంటర్ ద్వారా రాఖీలు, స్వీట్లు, ఇతర వస్తువులను కూడ ఇతర ప్రాంతాలకు కార్గో సేవలు ద్వారా పంపించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు 9154298531, 9154298553, 9154298533 సెల్ నంబర్లను సంప్రదించాలని సూచించారు.

## విద్యార్థిని అదృశ్యం

ఇంద్రవెల్లి, ఆగస్టు 17: ఇంద్రవెల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని అందునాయక్‌తండాకు చెందిన కాక్‌నాటే సంబాజీ కూతురు మహేశ్వరి(21) అదృశ్యమైనట్లు ఎస్ఐ దుబ్బాక సునీల్ తెలిపారు. శనివారం ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం...కాక్‌నాటే మహేశ్వరి ఉట్నూర్‌లో కంప్యూటర్ శిక్షణ పొందుతుంది. శుక్రవారం ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్లిన మహేశ్వరి ఉట్నూర్‌కు వెళ్తున్నట్లు చెప్పింది. తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆమె కోసం బంధువుల ఇళ్లలో వెతికారు. ఆచూకీ లభించకపోవడంతో శనివారం తండ్రి సంబాజీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## అక్రమ నిర్మాణాలు తొలగించాలి

ఇంద్రవెల్లి, ఆగస్టు 17: ఇంద్రవెల్లిలోని మార్కెట్ కమిటీ కార్యాలయానికి అనుకొని ఉన్న నాలాల్యాండ్ స్థలంలో అక్రమ నిర్మాణాలను తొలగించాలని డీఎల్‌పీవో ప్రభాకర్ అన్నారు. శనివారం మండలంలోని మార్కెట్ కమిటీ కార్యాలయానికి అనుకొని ఉన్న నాలాల్యాండ్ స్థలంలో చేపట్టిన అక్రమ నిర్మాణాలను పరిశీలించారు. వారి పూర్తి వివరాలు సేకరించి వారికి నోటీసులు జారీ చేయాలన్నారు. జిల్లా అధికారుల ఆదే